# 5. రవాణా విద్య

1. సైకిల్ వెనుక భాగంలో వుండవలసినది **ఎర్రటి రిఫ్లెక్టరు.**
2. జీబ్రా క్రాసింగ్ ఎవరి కొరకు **పాదాచారులు రోడ్డును దాటటానికి.**
3. రవాణానిర్వహణ చాలావరకు **రవాణావిద్య** పై ఆధారపడి వుంటుంది .
4. రోడ్డు భద్రతా చర్యల వల్ల **ప్రమాదాలను** నివారించవచ్చు.
5. **ప్రవేశం లేదు** అనే గుర్తు రాసి ఉంటే ఆ రోడ్డుపై వెళ్ళకూడదు.
6. మోటారు వాహనాలు/ ఇంధన శక్తితో నడిచే వాహనాలు నడుపువారు తప్పకుండా **డ్రైవింగ్ లైసెన్సు** వుండాలి.
7. **జీబ్రా క్రాసింగు** రోడ్డు దాటుటకు అనువైనది.
8. సైకిలు ఒక **స్వయంచాలిత** వాహనం.
9. జీబ్రాకాసింగ్ ఉన్నచోట **నెమ్మదిగా** కదలాలి.
10. బాగా అలోచించి రూపొందించిన రోడ్డు భద్రతా చర్యల వల్ల **ప్రమాదాలు** నివారించడం సాధ్యం.



జీబ్రా క్రాసింగ్






ప్రమాదాలు

## ప్రశ్నలు – జవాబులు

**1. రవాణా నిర్వహణ దేనిపై ఆధారపడి వుంది?**

జ. రవాణా నిర్వహణ చాలావరకు రవాణా విద్యపై ఆధారపడి వుంటుంది.

**2. ట్రాఫిక్ విద్య ముఖ్య ఉద్దేశ్యము ఏమిటి?**

జ. ప్రమాదాలను నివారించడమే ట్రాఫిక్ విద్య ముఖ్య ఉద్దేశ్యము

**3. రాత్రి ప్రయాణ సమయంలో సైకిల్‌కి తప్పనిసరిగా ఉండవలసినది ?**

జ. ముందు దీపం(డైనమో), వెనుక ఎర్రటి రిఫ్లెక్టర్.

**4. రోడ్లను ఉపయోగించుటలో భద్రతా చర్యలను పాటించుట ఎందుకు అవసరము ?**

జ. **రోడ్లు – భద్రతా చర్యల అవసరము**

1. ప్రమాదాలను నివారించవచ్చును.
2. ప్రాణాలను కాపాడుకొనవచ్చును.
3. వాహనాలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూడవచ్చును.
4. క్షేమంగా గమ్య స్థానాన్ని చేరుకోవచ్చు.



సైకిలును ఉపయోగించు వారు

**5. ఇంధన శక్తితో నడిచే వాహనాలు/ మోటారు సైకిళ్ళు, స్కూటర్లను ఉపయోగించువారు తీసుకోవాల్సిన జాగ్రత్తలేవి?**
**/ రోడ్డు ప్రమాదాలను ఎట్లు నివారించవచ్చు?**

జ. **స్కూటర్లను ఉపయోగించువారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

1. బ్రేకులు, దీపాలు, హారన్‌లను సరిచూసుకోవాలి.
2. బ్రేకులను అకస్మాత్తుగా ఉపయోగించరాదు.
3. వాహనాలు నడుపునపుడు ఏకాగ్రతను పాటించాలి.
4. మద్యం సేవించి వాహనాన్ని నడుపరాదు.
5. హారన్‌ను బాగా ఆలోచించివాడాలి.
6. సరైన సంజ్ఞలు కోసం వాహన లైట్లను ఉపయోగించాలి.
7. సంజ్ఞలు ఇవ్వకుండా ప్రక్కకు మళ్ళరాదు.
8. ముందున్న వాహనానికి కనీసం 20 అడుగుల దూరంలో వుండాలి.
9. జీబ్రా క్రాసింగ్ వద్ద నిదానంగా వెళ్ళాలి.
10. హెల్మెట్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలి.
11. ఇద్దరికి మించి స్కూటర్‌పై ప్రయాణం చేయరాదు.
12. అతి వేగం ప్రమాదకరం.
13. స్కూల్ జోన్ వద్ద జాగ్రత్తగా నడపాలి.
14. డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే వాహనాన్ని నడుపరాదు.





ప్రమాదాలు





అతి వేగంగా వెల్తున్న మోటారు వాహనం



No parking



హెల్మెట్ ధరించిన వాహన దారులు

**6. సైకిలుపై పోయే వారు ఏఏ జాగ్రత్తలు పాటించాలి?**

జ. 1. ఫుట్ పాత్ పై సైకిలు నడపరాదు.
2. జీబ్రా క్రాసింగ్ వద్ద పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలి.
3. బెల్లు, బ్రేకులు సరియైన స్థితిలో ఉంచుకోవాలి.
4. సైకిలు వెనుక ఎర్రని రెఫ్లెక్టరు ఉండాలి.
5. రాత్రివేళ ప్రయాణించునపుడు లైటు ఉండాలి.
6. ప్రక్కకు తిరిగేటప్పుడు చేతి గుర్తులు చూపాలి.
7. ఇంధన శక్తితో నడిచే వాహనాలతో పోటీ పడరాదు.
8. తరచుగా ఊడిపోయే చైన్ ఉన్న సైకిలును వాడరాదు.



రోడ్డు భద్రతా గుర్తులు



స్కూల్ జోన్

K. S. BOOKS BY K. SURESH - 9441775926